కుంటలో పడి ఒకరి మృతి

తాండూర్, ఫిబ్రవరి 20 : మూడు రోజుల క్రితం మతిస్థిమితం లేక ఇంటి నుంచి వెళ్లిన షేక్ సాబీర్ అలీ మంగళవారం తాండూర్‌లోని మద్దిబోయిన భీమయ్యకు సంబంధించిన చేనులోని కుంటలో పడి శవమై కనిపించాడు. తాండూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్యానికి బానిసైన మృతుడు షేక్ సాబీర్‌అలీ మతిస్థిమితం లేకుండా తిరుగుతు ండేవాడు. నీళ్లు తాగేందుకు కుంట వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ కాలు జారి కుంటలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 20: మండలం లోని సూరారం గ్రామానికి చెందిన పాలమాకుల నారాయణ(70) ఆత్మ హత్య చేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ చంద్రకుమార్ మంగళవారం తెలిపారు. నారాయణ ఈ నెల 16న మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడి చేయి చేసుకున్నాడు. రాత్రి పొలం వద్దకు వెళ్లి పడుకున్నాడు. ఉదయం ఇంటికి వచ్చే సరికి భార్య మంచంలో పడుకుని బాధపడడం గమనించి తిరిగి పొలానికి వెళ్లి మన స్తాపంతో పురుగుల మందు తా గాడు. కుటుంబ సభ్యులు గమనిం చి మంచి ర్యాల దవాఖానకు తరలించి చికిత్స చేయించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపాయా డు. కొడుకు సురేందర్ ఫిర్యా దు మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ పేర్కొన్నాడు.

కరాటే పోటీలో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

కన్నెపల్లి, ఫిబ్రవరి 20 : ఈ నెల 18న బెల్లంపల్లిలో జరిగిన నేషనల్ ఇన్విటే షన్ కరాటే పోటీల్లో కన్నెపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు జాగృతి, శరణ్య ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించినట్లు హెచ్ఎం రమేశ్ తెలిపారు. మంగళ వారం పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు

23 నుంచి విజయసంకల్ప యాత్ర

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 20 : ఈ నెల 23వ తేదీన జిల్లాలో ప్రారంభం కానున్న విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తులా ఆంజనేయులు అన్నారు. మంగళ వారం బీజేపీ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని తాండూరులో 23న ప్రారంభమై 24న ఉదయం ఇందా రంలో ముగుస్తుందన్నారు. ఈ యాత్రను అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు వెంకటేశ్వర రావు, ఆకుల అశోక్, బండి మల్లికార్జున్, బోయిని హరికృష్ణ, ప్రభాకర్ రావు, బొద్దుల మల్లేశ్, ముద్దాం మల్లేశ్, తది తరులు పాల్గొన్నారు.

నేడు 'కిసాన్ సమ్మాన్'పై ప్రత్యేక శిబిరం

జన్నారం, ఫిబ్రవరి 20 : మండలం లోని కవ్వాల్ క్లస్టర్‌లోని రైతులకు ఫిబ్రవరి 21న పీఎం కిసాన్ సమ్మాన్ పథకంపై ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిం చనున్నట్లు ఏఈవో సయ్యద్ అక్రమ్ తెలిపారు. ఈ కేవైసీ , ఆధార్ కార్డు లింక్ చేసుకోనివారి కోసం, పీఎం కిసాన్ సంబంధించిన సందేహాలను వివరించేందుకు దేవునిగూడలో రైతు వేదికలో ఈ శిబిరాన్ని నిర్వహించ న్నుట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని క్లస్టర్ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సైన్ టెస్ట్‌లో ప్రతిభ

జన్నారం, ఫిబ్రవరి 20 :జిల్లా స్థాయి సైన్స్ టెస్ట్‌లో జన్నారం మండలం కల మడుగు పాఠశాలకు చెందిన 9వ తర గతి విద్యార్థి ఎస్‌కే అశ్వక్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా సైన్స్ అధికారి మధుబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ప్రధానోపా ధ్యాయుడు తెలిపారు. జిల్లా స్థాయిలో ద్వితీస్థానంలో నిలిచి అశ్వక్‌ను ఉపా ధ్యాయులు గ్రామస్తులు అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, రమేశ్, రాజేందర్, నర్సయ్య, తిరుపతి పాల్గొన్నారు.

నేటి నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర షురూ..

- వివిధ మండలాల్లో జరిగే జాతరకు అధికారుల ఏర్పాట్లు
- మేడారానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

జాతర తేదీలు..

- ఫిబ్రవరి 21న సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు గద్దెపైకి వస్తారు.
- 22న చిలకల గుట్ట నుంచి సమ్మక్క దేవత గద్దెలపైకి వస్తుంది.
- 3న అమ్మవారికి మొక్కులు సమర్పించడం
- 24న శనివారం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజు వన ప్రవేశం.

మంచిర్యాల టౌన్ : బస్సుల్లో తరలి వెళ్తున్న భక్తులు

మంచిర్యాలటౌన్/మంచిర్యాల ఏసీసీ/చెన్నూర్ టౌన్ /చెన్నూర్/మందమర్రి, ఫిబ్రవరి 20 : మాఘ శుద్ధ పౌర్ణమి (సమ్మక్కల పున్నం) రోజున రెండేళ్లకో సారి జరిగే భక్తుల కొంగు బంగారం సమ్మక్క-సార లమ్మ జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మేడా రంలో మహా జాతర జరగనుంది. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో జరిగే జాతరకు మునిపాలిటీలు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసి భక్తులకు వసతులు కల్పించారు. జాతర జరిగే ప్రాంతాలకు ఆర్టీసీ అధికారులుబస్సులు నడుపుతున్నారు. చెన్నూర్ బస్టాండ్ నుంచి మేడారానికి వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మరికొంత మంది ట్రాక్టర్లు, టాటా ఏసీలు, ఆటోలు, తదితర ప్రైవేట్ వాహనాల్లో తరలివెళ్లారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలో జాతరకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కేంద్రంలో గోదావరి నది వద్ద జరిగే జాతరకు వచ్చే భక్తుల కోసం విద్యుత్, తాగునీరు, ట్యాంకర్లు, టెంట్లు, క్యూలైన్లు, షవర్ బాత్ కులాయిలు, బట్ట మార్చుకునే గదులు, వాహనాల పార్కింగ్ స్థలం తదితర వసతులు ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం సమీపంలో ఇల్లారీ (తల్లుల గుడి) నుంచి సారలమ్మతో పాటు పగిడిద్దరాజు, గోవింద రాజు, జంపన్నలను గద్దెలపైకి చేర్చనున్నారు. మందమర్రి మార్కెట్, బస్టాండ్ నుంచి మేడారం జాతరకు ఆర్టీసీ అధికారులు నిజామాబాద్, నిర్మల్ డిపోలకు చెందిన 65 బస్సులను భక్తులకు అందు బాటులో ఉంచారు.

మేడారానికి తరలుతున్న భక్తులు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 20: మేడారం సమ్మ క్క-సారలమ్మ జాతరకు భక్తులు తరలివెళ్తున్నారు. మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన పికప్ పాయింట్ నుంచి భక్తులు ఆర్టీసీ బస్సుల్లో మేడారానికి తరలివెళ్తున్నారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల నుంచి ఆరు పికప్ పాయింట్ల నుంచి మంగళవారం మొత్తం 174 బస్సుల ద్వారా 8944 మంది ప్రయాణికులను తర లించారు. ఇందులో 4840 మంది మహాలక్ష్మి పథకం కింద ఉచితప్రయాణం, 4104 మంది చార్జి చెల్లించి ప్రయాణాలు సాగించారు.

జాతరను ఘనంగా నిర్వహించుకోవాలి

నస్పూర్, ఫిబ్రవరి 20 : సమ్మక్క-సారలమ్మ జాత రను ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ బదా వత్ సంతోష్ పిలుపునిచ్చారు. నస్పూర్‌లోని కలెక్ట రేట్‌లో డీఈవో యాదయ్యతో కలిసి జాతర పోస్ట ర్‌ను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పారి శుధ్య నిర్వహణ, తాగునీరు, వైద్య శిబిరాలను తది తర వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రీన్ కోర్ సమన్వయకర్త గుండేటి యోగేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాల ఏసీసీ : జిల్లా కేంద్రంలో గోదావరి నది వద్ద అమ్మవార్ల గద్దెల చుట్టూ ఏర్పాట్లు చేసిన టెంట్లు

నస్పూర్ : పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్‌సంతోష్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

తాండూర్, ఫిబ్రవరి 20 : మండలంలోని మాదారం, రేచిని, కిష్టంపేట, తాండూర్, బోయపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, పలు అభి వృద్ధి పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారం భించారు. నియోజకవర్గంలో సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సూరం రవీం దర్‌రెడ్డి, సిరంగి శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ఈసా, నాయకులు గట్టు మురళీధర్‌రావు, కడారి రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, తది తరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన కార్య క్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీటీసీలు సూరం రవీందర్‌రెడ్డి, సిరంగి శంకర్, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు

- హాజీపూర్ తహసీల్దార్ సతీశ్‌కుమార్

హాజీపూర్, పిబ్రవరి 20 : ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మని హాజీపూర్ తహసీల్దార్ సతీశ్ కుమార్ హెచ్చరిం చారు. మంగళవారం గుడిపేట శివారులోని సర్వే నంబర్ 197, 198, 199లోని ప్రభుత్వ భూమి చుట్టూ సిమెంట్ పోల్స్ ను పాతించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గుడిపేట శివారులోని ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు ట్రాక్టర్ పెట్టి చదును చేయడం లాంటి పనులు చేసినట్లు తెలుసుకొని సిమెంట్ పోల్స్‌ను వేయించామన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ ప్రభు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ భూమికి సిమెంట్ పోల్స్ వేయించిన తహసీల్దార్

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

భీమారం, ఫిబ్రవరి 20 : భీమారంతో పాటు. పోలంపల్లి, గొల్లవాగు, చుట్టు పక్కల ప్రాంతాల్లో అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారని తహసీల్దార్ సదానందా నికి వినతి పత్రం అందజేశారు. భీమారంలో క్రీడా మైద నానికి భూమి, బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఊర చెరువు చాలా వరకు కబ్జాకు గురైందని దాన్ని కాపాడాలని తెలి పారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మరు గుదొడ్లు నిర్మించాలని కోరారు.

బెస్ట్ ప్రిన్సిపాల్‌గా ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి

అవార్డు అందుకుంటున్న ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి

జన్నారం, ఫిబ్రవరి 20 : శ్రీనివాస రామాను జన్ ఫౌండేషన్ 20 వ వార్షికోత్సవం 2023-24 సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ ఎక్సలెన్స్ అవార్డుల్లో భాగంగా మండల కేంద్రంలో స్లేట్స్ హైస్కూల్‌కు చెందిన ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డికి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఏనుగు రజితారెడ్డి, వివిధ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్లు అభినందించారు.

పట్టుదలతో చదవాలి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 20: ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని వాగేశ్వర కళా శాల ప్రిన్సి పాల్ అప్పని లక్ష్మణ్ సూచించారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం వాగేశ్వర కళాశాల సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సమావే శంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శ్రీధ ర్‌రెడ్డి, శ్రీనివాస్, సాగర్, నరేశ్, రమణ, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 20: పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం తెలుగు విభా గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన కవయిత్రి సుబ్బాయమ్మ మాట్లాడుతూ మృతృభాషా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా, తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేశ్, డాక్టర్ హరీశ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతరలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై తీర్మానం

మంచిర్యాల అర్బన్/కాసిపేట/లక్షెట్టిపేట/జైపూర్, ఫిబ్రవరి 20 : మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరపై పాత మంచిర్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మాళవి దేవి ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళ వారం నమూనా జిల్లా పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ జాతరలో పాటిం చాల్సిన అంశాలపై చర్చించారు. ప్లాస్టిక్ వాడవద్దని, బట్ట సంచులు, స్టీల్ పాత్రలను వాడాలని, జంపన్న వాగును కలుషితం చేయకూడదని తీర్మా నించారు. ఇదే విధంగా కాసిపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్, లక్షెట్టి పేట మండలం దౌడేపల్లి ఉన్నత పాఠశాల, జైపూర్ మండలం కుందారం జడ్పీపాఠశాలల్లోనూ నమూనా జిల్లా పరిషత్ సమావేశాలు నిర్వహించారు.

కాంగ్రెస్‌లో ముసలం

- కొత్తగా వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని నాయకుల అసహనం

భీమారం, ఫిబ్రవరి 20 : భీమారం కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఎన్నికల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికే ప్రాధాన్యమ్విడంతో పాటు, పనులు కేటాయిస్తున్నారని, పదేళ్లుగా పార్టీ కోసం కృషి చేస్తున్న వారిని పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ యువజన నాయకులు మండిపడుతున్నారు. ఇదే విషయంపై సోమ వారం భీమారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయా నికి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ దృష్టికి స్థానిక యువజన నాయకుడు అర్కల రమేశ్ తీసు కెళ్లి అసహనం వ్యక్తం చేశాడు. అందరికీ పనులు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పి వెళ్లిపో యారు. దీంతో కాంగ్రెస్ యువజన నాయ కులు తంగళ్లపల్లి అరుణ్ కుమార్, అర్కల రమేశ్ వాట్సాప్ గ్రూపుల్లో కాంగ్రెస్ నాయ కత్వం, స్థానిక నాయకుల భూ కబ్జాలు, ఇసుక, వెంచర్లలో డబ్బులు వసూలు చేస్తు న్నారంటూ ఆరోపిస్తూ చేసిన పోస్టులు వైరల్ అయ్యాయి.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న రూరల్ సీఐ అష్టలుద్దీన్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 20 : సైబర్ నేరాలు, ఉమెన్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి రూరల్ సీఐ అష్టలుద్దీన్ అన్నారు. మంగళ వారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సును తాళ్ల గురిజాల ఎస్ఐ నరేశ్‌తో కలిసి నిర్వహించారు. విద్యార్థినులపై జరుగు తున్న అఘయిత్యాలు, వేధింపులు, ర్యాగింగ్, సైబర్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్ గంజా యి, డ్రగ్స్ నివారణ, షీ టీమ్స్ ప్రాముఖ్యతపై సమగ్రంగా వివరించారు. అండ్రాయిడ్ ఫోన్ వినియోగంతో ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోయాయని గుర్తు చేశారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చ రర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ మోతీలాల్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 20 : ఈ నెల 28 నుంచి ఇంటర్మీడి యట్, మార్చి 18 నుంచి పదవ తరగతి, వార్షిక పరీక్షలను పకడ్బం దీగా నిర్వహించేందుకు అధికా రులు సమన్వయంతో కృషి చేయా లని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. మంగళవారం అద నపు కలెక్టర్ చాంబర్‌లో డీఈవో, డీఐ ఈవో, పోలీసు అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షా నిర్వహించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలు, పదోతరగతి పరీక్షల కోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి, స్క్వాడ్ బందాలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐఈవో శైలజ, డీఈవో యాదయ్య, ఏసీపీ ప్రకాశ్, కళాశాలల ప్రిన్సిపాళ్లు శరత్ కుమార్, నగేశ్, సంబంధిత శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

- డీఈవో యాదయ్య

మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 20 : పరీ క్షలంటే భయానికి గురికాకుండా రాయా లని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య తెలిపారు. మైనార్టీ ఫంక్షన్ హాలులో హాజీపూర్, నస్పూర్ మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్షలపై నిర్వహించిన అవగాహన, ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టు శ్రీహరి, సమన్వయకర్తలు నస్పూర్ మున్సిపల్ కమిషనర్ సతీశ్, మండల పరిషత్ అధికారి శ్రీనివాస రెడ్డి, విద్యా శాఖ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, డీసీఈబీ సెక్రటరీ కొండు భీంరావు, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ కుమార స్వామి, ఆయా సబ్జెక్టుల నిపు ణులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

భయం వీడితే జయం మీదే
-ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీహరి

కోటపల్లి, ఫిబ్రవరి 20 : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల పై భయాన్ని వదిలేస్తే విజయాన్ని సులభంగా సాధించవచ్చు నని ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీహరి అన్నారు. కోటపల్లి రైతువేదికలో కోట పల్లి, వేమనపల్లి మండలాల్లోని పదవత రగతి విద్యార్థులకు మంగళవారం పరీ క్షల సంసిద్ధత కోసం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మంత్రి సురేఖ, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి కే చౌదరి, డీసీఈబీ సెక్రటరీ కే భీమారావు, మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి, వేమ నపల్లి ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, కోట పల్లి ఎంపీవో అక్బర్ మొహియుద్దీన్, సూపరింటెండెంట్ లక్ష్యయ్య, వేమనపల్లి ఎంపీవో బాపురావు, కోటపల్లి, వేమన పల్లి, మండలాలకు చెందిన ఉన్నత పాఠ శాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠ శాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, సంతోష్, శివ, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, తిరుపతి, సదయ్య, సీఆర్పీలు సంపత్, మొగిలి, గణపతి పాల్గొన్నారు

గడ్డి వాము దగ్ధం

కోటపల్లి, ఫిబ్రవరి 20 : కోటపల్లి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన బజ్జూరి మల్లయ్య, పోచ్చయ్య ఇంటి సమీపంలో పశువుల కోసం నిల్వ చేసుకున్న వరి గడ్డి వాము సోమవారం రాత్రి దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారని బాధితులు అనుమానం వ్యక్తం చేశారు.

భైరవ కోనలో వైభవంగా హోమం

హోమం చేస్తున్న అర్చకులు, భక్తులు

కోటపల్లి, ఫిబ్రవరి 20 : కోటపల్లి మండలంలోని పారు పల్లి సమీపంలోని భైరవ కోన ఆధ్యాత్మిక శోభ సంతరిం చుకుంది. శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, ప్రవ చనిధి, పౌరాణిక ప్రవర డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో నరదోశ నివారణ కాళభైరవ హోమం నిర్వహించారు. భైరవుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పారుపల్లి చుట్టు పక్కల గ్రామాలతో పాటు చెన్నూర్, మంచిర్యాల, గోదావరిఖని పట్టణాల నుంచి భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. శ్రీ కాళభైరవ స్వామి భక్తబృందం ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

గీతా హవణ యజ్ఞం

గీతా హవణ యజ్ఞంలో భక్తులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 20 : శ్రీరాంపూర్ ఆర్కే 8కాలనీలోని గీతా ప్రశాంతి నిలయం 32వ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీ మధ్భగవ ద్గీత సంత్సంగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దాసరి రాజేశం, కార్యదర్శి డీడీ ప్రసా ద్ ఆధ్వర్యంలో గీతా మందిర్‌లో శ్రీ కృష్ణునికి అభిషేకాలు, అర్చనలు, 18 హోమగుండాలతో గీతా హవణ యజ్ఞాన్ని భక్తులు నిర్వహించారు. గీతాపారాయణం, గీతా ప్రబో ధ చేశారు. అనం తరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మధ్భగవద్గీత సత్సంగ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మనోహర్, సమ్మయ్య, మహేంద్ర చారి, మల్లేశ్, ఆనందం, సారయ్య, రాంబాబు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

దవాఖానను తనిఖీ చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

దండేపల్లి, ఫిబ్రవరి 20 : గ్రామాల అభివృద్ధికి సంబంధిత అధి కారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. దండేపల్లి మండలంలోని కర్ణపేట, నెల్కివెంకటాపూర్, కన్నెపల్లి, గూడెం జీపీలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావుతో కలిసి పర్యటిం చారు. ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్డు, అంతర్గత రహదారులను పరిశీలించి పలు సూచ నలు చేశారు. అనంతరం పీహెచ్‌సీని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీని వాస్, ఈజీఎస్ ఏపీవో దుర్గాదాస్, జీపీ కార్యదర్శులు సునీత, సుష్మ, సనంద, నాగరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఐఎఫ్‌టీయూ వినతి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 20 : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియాలో అమలవుతున్న హైపవర్ కమిటీ ఒప్పంద వేత నాలు అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డీ బ్రహ్మానందం మంగళవారం హైదరాబాద్ ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో సివిల్, సివిక్, సులబ్, డిపార్ట్‌మెంట్లలో కాంట్రాక్ట్ కార్మికులు 30 వేల మంది పనిచేస్తు న్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీరాంపూర్ డివిజన్ నాయకులు ఎం శంకర్, ఈశ్వర్, త్రిమూర్తులు, శేఖర్, బాపు, సురేశ్ పాల్గొన్నారు.

మేకలమండి, తైబజార్‌ల వేలం వాయిదా

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 20: మంచిర్యాల మున్సిపాలిటీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మేకల మండి, తైబజార్ కోసం పిలిచిన వేలం పాటలు వాయిదా వేశారు. ఈ రెండు వేలం పాటలను దక్కించుకోవడానికి పలువురు గుత్తేదారులు హాజరైన ప్పటికీ వేలంపాట రుసుము అధికంగా ఉండడంతో వారు మొగ్గ చూపలేదు. వాటిని వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, మేనే జర్ విజయ్‌కుమార్, ఆర్ఐ మజార్, బిల్